## క్లుప్తంగా

### పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



**సిరికొండ:** పండుగలను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రామ్ సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం గ్రామాభివృద్ధి కమిటీలు, మైనార్టీ సంఘాలతో ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజు వినాయకులను రోడ్లపై పెట్టి వెళ్లిపోకుండా నిమజ్జనం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఏఎస్సై బాల్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

### మొక్కలను నాటాలి



**నిజామాబాద్ రూరల్:** పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలను నాటాలని గీత భవనం కోశాధికారి అరెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. నగరంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనం ప్రాంగణంలో గురువారం తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకుని మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లుగా ప్రతి శ్రావణమాసంలో తులసీ, ఉసిరిక, మామిడి చెట్లను గీత భవనంలో నాటి సంరక్షిస్తున్నట్లు తెలిపారు. చంద్రశేఖర్‌శర్మ , షేర్ల దయనంద్, లక్కంరెడ్డి, గుర్రం ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

### విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



**నిజామాబాద్ రూరల్:** విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఈవో సేవ్లా అన్నారు. మండలంలోని గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పలు అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజనం, తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఎంఈవోను ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్‌ఎం శకుంతల దేవి, బట్టు కృష్ణరెడ్డి, అంజయ్య, శ్యామల, జయసాగర్, శ్రీరామ్ లక్ష్మణ్, దేవన్న పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రారంభం



**నిజామాబాద్ రూరల్:** డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ రైతు వేదికలో గురువారం అర్హులై ఉండి రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు తీసుకొని ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టినట్లు ఏవో సుధ మాధురి తెలిపారు. అలాగే గ్రామంలో రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ, రైతుల వివరాలను కంప్యూటర్లలో అప్‌లోడ్ చేసే ప్రక్రియను చేపట్టారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

### డీఏలను విడుదల చేయాలి



**నిజామాబాద్‌నాగారం:** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు నాలుగు డీఏలు రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే 30 శాతంతో ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు భోజారావు, మదన్‌మోహన్, ఈవిఎల్ నారాయణ, లావు వీరయ్య, వెంకట్రావు, శిర్ప హనుమాండ్లు, దీన సుజన, ప్రసాద్‌రావు, రాధాకృష్ణ, లింగం పాల్గొన్నారు.

### పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్‌అర్బన్:** ప్రభుత్వ నిబంధనలు పాటించని నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు డీఈవోకు వినతిపత్రం అందించారు. ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశిధర్, దామ సునీల్, దుర్గాదాస్, బాలకష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారుతినగర్ రోడ్లు

- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- ఇబ్బందుల్లో ప్రజలు



మారుతినగర్‌లోని డ్రెయినేజీలో పెరిగిన పిచ్చిమొక్కలు



కాలనీలో కంకర తేలిన రహదారి

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని 42వ డివిజన్ పరిధిలోగల మారుతినగర్‌లో రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. రహదారులపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీల్లో పిచ్చిమొక్కలు పెరగడంతో మురుగునీరు సక్రమంగా పారడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీ పరిస్థితి..**

మారుతీనగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సరిగా లేకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో మురుగునీరు నిల్వ ఉంటుంది. దీంతో దోమలు విజృంభించడంతో వ్యాధులకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. మురికి కాలువలను శుభ్రం చేయక నెలలు గడుస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. మారుతీనగర్‌లోని పారిశుధ్యంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మారుతీనగర్‌లో గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, డ్రెయినేజీలను శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



రోడ్డుపై ఏర్పడిన గుంత

**అధికారులు స్పందించాలి..**

మారుతినగర్‌లో డ్రెయినేజీలను శుభ్రం చేయక దాదాపు నెల రోజులు అవుతుంది. ఇప్పటికే డ్రెయినేజీల్లో పిచ్చిమొక్కలు మొలిచి నీరునిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో దోమలు ఆవాసులు ఏర్పాటుచేసుకోవడంతో కాలనీవాసులు రోగాల బారినపడుతున్నారు. రోడ్లు సైతం గుంతలు తేలి అధ్వానంగా మారాయి. అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. **–వి అశోక్,** మారుతినగర్ వాసి

## నేటి చిత్రం..



ఖలీల్‌వాడిలోని రోడ్డుపై నిలిచిన వాహనాలు

### ట్రాఫిక్ సమస్యను పరిష్కరించరూ!

నగరంలోని ఖలీల్‌వాడి ప్రాంతంలోగల ప్రధాన రోడ్డుపై గురువారం మధ్యాహ్నం ఒకవైపు వాహనాలు నిలపడం.. మరోవైపు తోపుడు బండ్లు ఉండడంతో గంట వరకు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఖలీల్‌వాడిలో ప్రధాన రహదారిపై వాహనాలు నిలపకుండా.. అలాగే తోపుడు బండ్లు ఉంచకుండ చూడాలని వాహనదారులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

**నిజామాబాద్ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. మొత్తం రూ.4కోట్ల 80లక్షల 79వేల చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా అన్ని హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని గుర్తు చేశారు. కిసాన్‌కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా వీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

# సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్‌నాగారం:** ప్రజలు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు అన్నారు. నగరంలోని పలు విద్యాసంస్థల్లో గురువారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్యా, మెదడువాపు వ్యాధుల నియంత్రణ పట్ల, పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నీటి కాలుష్యం జరుగకుండా ప్రతిరోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలన్నారు. నిత్యం పోషకాహారం తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధకత పెరిగి, అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చన్నారు. నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, అధ్యాపకులు ఎస్ఆర్ డిజీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

## సంక్షిప్తం

### ఎస్సైకి సన్మానం



**సిరికొండ:** సిరికొండకు కొత్తగా వచ్చిన ఎస్సై రామ్‌ను గురువారం రావుట్ల వీడీసీ సభ్యులు సన్మానించారు. సభ్యులు నందు, నాని, ప్రసాద్, లింబాగౌడ్, సాయన్న తదితరులు ఉన్నారు.

**నగరంలో..**



**ఖలీల్‌వాడి:** ఇటీవల నగరంలోని ఐదవ టౌన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌ను గురువారం వర్ని రోడ్ భీమ్‌సేన మాలసంఘం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. నాయకులు రామచందర్ గైక్వాడ్, మారుతి, రాజు, అశోక్, బాబురావు పాల్గొన్నారు.

### క్రీడా దుస్తుల పంపిణీ

**నిజామాబాద్ రూరల్:** డిచ్‌పల్లి మండలంలోని



ఖిల్లా డిచ్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు గురువారం స్పోర్ట్స్‌డే సందర్భంగా డిచ్‌పల్లి గల్ఫ్ చేయూత సంఘం ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. హెచ్‌ఎం సీతయ్య, తులసిదాస్, అశోక్, మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మోర్తాడ్‌లో..**

**మోర్తాడ్:** మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా దుస్తులను డీసీసీ కార్యదర్శి గిర్మాజి గోపి పంపిణీ చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న ఫోన్ అందజేత



**ఖలీల్‌వాడి:** నగరంలోని రెండోటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో ఓ వ్యక్తి ఫోన్ పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి, బాధితుడికి అందజేశారు. ఎస్సై యాసీన్ అరాఫత్, సిబ్బంది ఉన్నారు.

# తెలుగు భాషను కాపాడుకోవాలి

**సాక్షి నెట్‌వర్క్:** తెలుగువారందరూ మన తెలుగు భాషను కాపాడుకోవాలని భాషాభిమానులు, సాహిత్యకారులు అన్నారు. నిజామాబాద అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవహారిక భాషోద్యమానికి పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలు బడుల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. అందరూ తెలుగు భాషను చక్కగా నేర్చుకోవాలని, భాష వారసత్వాన్ని తర్వాతి తరాలకు పదిలంగా అందించాలని అన్నారు. నగరంలోని శబ్దతరంగిణి సంస్థ కార్యాలయంలో అధ్యక్షుడు సేర్ల దయానంద్, సభ్యులు తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

నిజామాబాద్ రూరల్‌మండలంలోని గుండారం పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. గిడుగు రామమూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





సిరికొండలో నృత్యం చేస్తున్న విద్యార్థులు.. గుండారంలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు







గిరిరాజ్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి.. ధర్పల్లిలో.. సిర్‌పూర్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

## నియామకం



**సుభాష్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) జిల్లా అధ్యక్షుడిగా ఆర్ మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సంఘం వ్యవస్థాపకుడు కోడూరు ప్రకాశ్, జిల్లా ప్రధానకార్యదర్శి రాజేందర్ మల్లేష్‌కు గురువారం నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రకాశ్, రాజేందర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులకు మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయా డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

### మహిళల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**నందిపేట్ (ఆర్మూర్):** ప్రతిఒక్కరూ మహిళల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై హరిబాబు అన్నారు. మండలకేంద్రంలోగల శ్రీసా యి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం షీటీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలపట్ల అ సభ్యకరంగా ప్రవర్తించిన, ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే షీటీం నెంబర్ 8712659795 కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూ చించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీటీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, షీటీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించాలి

**నిజామాబాద్ రూరల్:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ నాన్‌టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈమేరకు వారు గురువారం డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తెయూ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. నాయకులు సాయిగౌడ్, భాస్కర్, విజయలక్ష్మి, వినోద్ కుమార్, ఉమారాణి, జ్యోతి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 160 |
| | | లైవ్ | 100 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 74,500 | వెండి (కిలో) | 90,200 |
| 22 క్యారెట్స్ | 68,767 | | |

- నిజామాబాద్ బిజినెస్

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 12 | 24 | గాజరుగడ్డ | 30 | 50 |
| బెండకాయ | 15 | 30 | పచ్చిమిర్చి | 15 | 30 |
| జీరకాయ | 35 | 50 | దోసకాయ | 15 | 30 |
| దొండకాయ | 25 | 50 | ఆలుగడ్డ | 30 | 50 |
| జిర్నుకాయ | 50 | 70 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిపువ్వు | 30 | 50 |
| వంకాయ | 30 | 50 | బీట్‌రూట్ | 30 | 50 |
| పాలకూర | 80 | 120 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 80 | 120 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 150 | 200 | గోరుచిక్కుడు | 30 | 50 |
| పుదీనా | 50 | 75 | చిక్కుడుకాయ | 35 | 50 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

- సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40 |
| స్క్రీన్-2 | మారుతినగర్(తెలుగు)-10.30 కమిటీ కుర్రోళ్లు(తెలుగు)-1.30,10.30 డిమోంటికాలనీ-2(తెలుగు)-4.30 స్త్రీ-2(హిందీ)- 7.30 |
| స్క్రీన్-3 | ఆయ్(తెలుగు)-10.35, 4.30, 10.15 తంగలాన్(తెలుగు)-1.30,7.15 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సరిపోదా శనివారం(తెలుగు)- 9.00, 12.30,4.00,7.30,11.00 |
| స్క్రీన్-2 | స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45 |
| స్క్రీన్-3 | కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.00,10.40 తంగలాన్(తెలుగు)-4.15 ఆయ్(తెలుగు)-7.35 |
| స్క్రీన్ -4 | డిమోంటికాలనీ-2(తెలుగు)-12.50 10.10 ఆయ్(తెలుగు)-3.55 మారుతినగర్ సుబ్రమణ్యం (తెలుగు)-7.00 |
| దేవి | సరిపోదా శనివారం(తెలుగు) |
| నటరాజ్ | తంగలాన్(తెలుగు) |
| విజయ్ | కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) |
| లలితామహల్ | మిస్టర్ బచ్చన్(తెలుగు) |

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం







నగరంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు.. పడకల్ గ్రామంలో.. ధర్పల్లిలో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

**సాక్షి నెట్‌వర్క్:** నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లోని విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు, క్రీడాపోటీలు నిర్వహించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులు అర్పించారు.